విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
దిభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 9 | ఆదివారం 26 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 9 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 26 SUNDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00


## ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనికిలు నిర్వహించిన జిల్లా కలెక్టర్




రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 25 : ప్రభుత్వ పాఠశాలల పునర్విభజన ప్రక్రియ శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పునః నిర్మాణం, పునర్విభజన ప్రక్రియలో భాగంగా బాపట్ల సూర్యలంక వెళ్లే మార్గంలోని సరస్వతి స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 543 మంది విద్యార్థులు నమోదు కాగా విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఆన్ లైన్ లో నిక్షిప్తం చేసిన విద్యార్థుల హాజరు, 13 తరగతి గదులలో విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఒక్కొక్క గదికి ఒక్కొక్క అధికారిని పంపించి హాజరు సరిగా ఉందా లేదా సరి పోల్చి ఫోటోలు తీయించారు. దాదాపు 45 నిమిషాలకుపైగా పాఠశాలలోనే ఉండి దస్త్రాలను పరిశీలించారు. ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 22 మంది ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రతి త్రై మాసంలో 48 పిరియడ్ లు ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలనే నిబంధనలను విధిగా పాటించాలన్నారు. ప్రభుత్వ విధానాలను ఉల్లంఘించరాదని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సిలబస్ పూర్తయిందా లేదా, స్లిప్ టెస్టులు తదితర పరీక్షల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా బోధన సక్రమంగా అందుతుందా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని ఆయన పలు సూచనలు చేశారు. విద్యార్థుల గైర్హాజర్ పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి

3వ పేజీలో



## 30 మందికి పద్మశ్రీ అవార్డులు...




న్యూఢిల్లీ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులను అందిస్తారు. పద్మశ్రీ అవార్డు ముప్పై మందిని వరించింది.

జోనస్ మాశెట్టి (వేదాంత గురు) - బ్రెజిల్
హర్వీందర్ సింగ్ (పారాలింపియన్ గోల్డ్ మెడల్ విన్నర్) - హర్యానా
భీమ్ సింగ్ భవేష్ (సామాజిక సేవ) - బీహార్
పి దక్షిణామూర్తి (డోలు విద్వాంసుడు) - పుదుచ్చేరి
ఎల్ హంగ్ థింగ్ (వ్యవసాయం-పండ్లు) - నాగాలాండ్
బేరు సింగ్ చౌహాన్ (జానపద గాయకుడు) - మధ్యప్రదేశ్
షేఖా ఏజే అల్ సబా (యోగా) - కువైట్
నరేన్ గురుంగ్ (జానపద గాయకుడు) - నేపాల్
హరిమన్ శర్మ (యాపిల్ సాగుదారు) - హిమాచల్ ప్రదేశ్
జుమ్డే యోమ్‌గామ్ గామ్లిన్ (సామాజిక కార్యకర్త) - అరుణాచల్ ప్రదేశ్
విలాస్ దాంగ్రే (హోమియోపతి డాక్టర్) - మహారాష్ట్ర
వెంకప్ప అంబాజీ సుగటేకర్ (జానపద గాయకుడు) - కర్ణాటక
నిర్మలాదేవి (చేతివృత్తులు) - బీహార్
జోయ్నచరణ్ బతారీ (థింసా కళాకారుడు) - అసోం
సురేశ్ సోనీ (సామాజిక కార్యకర్త) - గుజరాత్
రాధా బహిన్ భట్ (సామాజిక కార్యకర్త) - ఉత్తరాఖండ్
పాండి రామ్ మాండవి (కళాకారుడు) - ఛత్తీస్‌గఢ్
లిబియా లోబో సర్దేశాయ్ (స్వాతంత్ర సమరయోధురాలు) - గోవా
గోకుల్ చంద్రదాస్ (కళలు) - పశ్చిమ బెంగాల్
సాల్లీ హోల్కర్ (చేనేత) - మధ్యప్రదేశ్
మారుతీ భుజంగరావు (సాంస్కృతికం, విద్య) - మహారాష్ట్ర
బతూల్ బేగమ్ (జానపద కళాకారిణి) - రాజస్థాన్
వేలు ఆసన్ (డప్పు వాద్యకళాకారుడు) - తమిళనాడు
భీమవవ దొడ్డబాలప్ప శిల్యేకాతర (తోలుబొమ్మలాట) - కర్ణాటక
పర్మార్ లవ్జీభాయ్ నాగ్జీబాయ్ (చేనేత) - గుజరాత్
విజయలక్ష్మి దేశ్ మానె (వైద్యం) - కర్ణాటక
చైత్రం దేవ్ చంద్ పవార్ (పర్యావరణ పరిరక్షణ) - మహారాష్ట్ర
జగదీశ్ జోషిలా (సాహిత్యం) - మధ్యప్రదేశ్
నీర్జా భట్లా (గైనకాలజిస్ట్) - ఢిల్లీ
హ్యూ, కొల్లీన్ గాంట్జర్ (సాహిత్యం, విద్య-ట్రావెల్) - ఉత్తరాఖండ్

## ఎమ్మెల్యే ఏలూరి జాబ్ ఫెయిర్ కు విశేష స్పందన

**పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగ యువత**

**కష్టపడి చదివి లక్ష్యాన్ని ఛేదించాలి : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**




రాయల్ జర్నలిజం (పర్చూరు) జనవరి 25 : క్రమశిక్షణ పట్టుదల కఠోర శ్రమతో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చు అని ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరు క్యాంపు కార్యాలయంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కో సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించారు. జాబ్ ఫెయిర్ కు 500 మంది యువతీ యువకులు హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఇంటర్వ్యూలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతీ యువకులకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో యువతి యువకులు కష్టపడే చదివేతత్వం ఉన్న ఉపాధి లేని నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు.అభ్యర్థులకు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. సమాజంలో ఎక్కువగా ఉండే కోర్సులను నేర్చుకోవటంతో పాటు ప్రతి అంశంపై స్పష్ట మైన అవగాహన ఉండాలన్నారు. ఈ ఎంప్లాయిమెంట్ సెల్ ఒకే రోజు కాకుండా లాంగ్ టర్మ్ సమగ్రంగా ఏర్పాటు చేస్తామన్నారు. యువతీ యువకుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు త్వరలో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.





# పర్చూరు ప్రజలకు అండగా.. ఎమ్మెల్యే సాంబన్న

## ప్రజల హృదయాల్లో జరగని ముద్ర వేసిన ఏలూరి

## నియోజకవర్గ చరిత్రను తిరగరాసిన సాంబన్న





ఉమ్మడి ప్రకాశం జిల్లాలో (ప్రస్తుతం బాపట్ల) అదో విలక్షణమైన నియోజకవర్గం. పూర్తిగా గ్రామీణ ప్రాంతం. వ్యవసాయకుటుంబాలు.. రైతు కూలీలు.. కార్మికవర్గాలతో పెనవేసుకున్న నియోజకవర్గం. ఒకప్పుడు ఆ నియోజకవర్గంలో పెత్తందారీ పోకడలు ఉండేవి. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదన్న అభిప్రాయం ఉండేది. ఏ అమావాస్యకో.. పౌర్ణమికో వారి దర్శన భాగ్యం దక్కేదనటంలో అతిశయోక్తి లేదు. ఎందరో యోధానుయోధులు ప్రాతినిధ్యం వహించిన పర్చూరు గడ్డమీద నుంచి వరసగా మూడుసార్లు గెలుపొంది ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. కేవలం పుష్కర కాలంలోనే ఆయన ప్రజలకు ఎంతో చేరువయ్యారు. ప్రజల విశ్వాసం.. నమ్మకాన్ని చూరగొన్నారు. నియోజకవర్గ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న సాంబశివరావు జన్మదినాన్ని ఈనెల 26న పెద్దఎత్తున జరిపేందుకు ప్రజలు సన్నద్ధమవుతున్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన ఎలా దగ్గరయ్యారు. . ప్రజల అభిమానాన్ని ఎలా చూరగొన్నారో తెలియజేసే సమాహారమే ఈ కధనం.

రాజకీయ అరంగేట్రం ఇలా. .మార్టూరు మండలం కోనంకి గ్రామానికి చెందిన సాంబశివరావు వ్యవసాయ పట్టభద్రుడు. కొంతకాలం ఉద్యానవన అధికారిగా రైతులకు సేవలు అందించారు. ప్రభుత్వ కొలువుకు రాజీనామా చేసి సొంతంగా కంపెనీ స్థాపించి ఎందరికో ఉపాధి చూపారు. 2012లో పర్చూరు రాజకీయాల్లోకి ప్రవేశించారు. పర్చూరు గడ్డపై కాలు మోపగానే ఆయన పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్లారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. నియోజకవరంలోని అన్ని గ్రామాలను చుట్టిముట్టొచ్చారు. పాదయాత్ర సాగినంత కాలం ఆయన గ్రామాల్లోనే ఉండి రాత్రి పూట ఏ గ్రామంలో బసచేస్తే ఆ గ్రామంలో సమస్యలపై అక్కడి ప్రజలతో మమేకమై తెలుసుకునేవారు. వాటిని పుస్తకంలో రాసుకుని నియోజకవర సమస్యలపై ప్రత్యేకంగా ఒక ఎన్నికల మేనిఫేస్టో రూపొందించుకుని 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ముంగిటకు వెళ్లారు. పార్టీ ఇచ్చిన మేనిఫేస్టోతో పాటు తాను గెలుపొందితే ఏం చేస్తానో తన మేనిఫేస్టోను ప్రజల ముందుంచి ఓట్లు అడిగారు. ఆ ఎన్నికల్లో గెలుపొందింది మొదలు 2024 ఎన్నికల దాకా తన విజయపరంపర కొనసాగింది. వరసగా మూడుసార్లు విజయం సాధించిన అరుదైన నేతగా.. సౌమ్యుడిగా రికార్డులకెక్కారు.

ప్రజా నాయకుడిగా చెరగని ముద్ర2012లో పాదయాత్రతో నియోజకవరంలో రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఆయన అక్కడి ప్రజలకు ఆరోగ్య ధీమాను కల్పించారు. నియోజకవర ప్రజలు వైద్యసేవల కోసం గంటల కొద్ది వ్యయ, ప్రయాసలకోర్చి గుంటూరు, ఒంగోలు, చీరాల వెళ్లి వైద్యసేవలు అందుకోవాల్సివచ్చేది. అసలే గ్రామీణ ప్రజలు. ఆపై రెక్కాడితే గానీ డొక్కాడని జనం. సొంతంగా వైద్యసేవలు చేయించుకునే ఆర్థిక స్థోమత ఉండదని గుర్తించిన సాంబన్న ఆరోగ్యశిబిరాల నిర్వహణ ద్వారా ప్రజలకు బాగా దగ్గరయ్యారు. ఆయన ఆధ్వర్యంలో ఈ పుష్కరకాలంలో కంటి వైద్యం, ఇతర ఆరోగ్య శిబిరాలు కొన్ని వందల సంఖ్యలో నిర్వహించారు. శంకర నేత్రాలయం.. ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ రమేష్ ఆసుపత్రుల వైద్య బృందాన్ని ఏకంగా నియోజకవర్గానికి తీసుకెళ్లి మెడికల్ క్యాంపులు నిర్వహించి అక్కడి ప్రజలకు పైసా ఖర్చు లేకుండా ఉచిత వైద్యసేవలు అందేలా తీసుకున్న చొరవ ఆయనకు పేద ప్రజల్లో ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టింది. తన సొంత ఆస్తులు కరిగించి ప్రజల ఆరోగ్యం కోసం పెద్దఎత్తున వెచ్చించారు.నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తూ వైద్య శిబిరాలు.. ఇతర సేవా కార్యక్రమాల నిర్వహణతో ప్రజల్లో ఒకడిగా కలిసిపోయారు. అందుకే ఆయనకు హ్యాట్రిక్ విజయాన్ని ప్రజలు అందించారని విశ్లేషకులు సైతం చెబుతారు.

అధికారం లేకున్నా ప్రజల చెంతనేఅధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ఆయనకు ప్రజల్ని వెన్నంటి ఉంటారనే పేరుంది. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా లేనప్పుడు మరోలా వ్యవహరించిన పరిస్థితి ఆయనలో చూడలేమని నియోజకవర్గ ప్రజలు అంటారు. అధికారంలో ఉంటే ప్రభుత్వాన్ని ఒప్పించి పెద్దఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి చర్యలు తీసుకుంటారని అధికారంలో లేనప్పుడు నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రజల గొంతుకగా ఉంటారని పేరుంది. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నా ఏ నాడు నియోజకవర్గంలో హింసా రాజకీయాలకు పాల్పడలేదు. ఏంచేసినా ఆయన హుందాగానే వ్యవహరిస్తారనే పేరు ప్రజల్లో ఉంది. ఎమ్మెల్యేను కలవటం అక్కడి ప్రజలకు పెద్ద కష్టమేమీ కాదు. ఎవరికి ఏ ఆపద ఉన్నా... ఇంకేమైనా సమస్య వచ్చినా.. వైద్యసేవలు అవసరమైనా నేరుగా ఆయన కార్యాలయానికి వచ్చేస్తారు. ఇక్కడకు రావటానికి ఎవరి అనుమతి.. సిఫార్సులు ఉండనవసరం లేదు. ఆసరా కోరుతూ వచ్చినా.. సమస్య చెప్పుకుందామని వచ్చినా ఆసాంతం ఓపిగ్గా ఉంటారు. ఆయన అందుబాటులో ఉంటే నేరుగా ప్రజల్ని ఆయనే కలుసుకుంటారు. ఆయన లేకుంటే కార్యాలయ సిబ్బంది వారి సమస్యను అడిగి తెలుసుకుంటారు. అందుకు పరిష్కారం చూపుతారు. కడుపుకాలినోళ్ల బాధ ఎలా ఉంటుందో బాగా తెలిసిన వ్యక్తిగా ఎమ్మెల్యే ఏలూరి తన కార్యాలయానికి వచ్చిన వారిలో నిరుపేదలు కనీసం బస్సు ఛార్జీలు పెట్టుకునే స్థోమత ఉండదని ఆయన గ్రహించినా.. కార్యాలయ ఉద్యోగులు గుర్తించినా వారికి దారి ఖర్చులు కూడా ఇచ్చి పంపుతారనే పేరుంది,. నియోజకవర్గ ప్రజలు అందరికి అందుబాటులో ఉండేలా అన్ని ప్రాంతాల నుంచి రవాణా సౌకర్యం విస్తృతంగా కలిగిన మార్టూరులో నియోజకవర్గ కార్యాలయం ఏర్పాటు చేసుకుని అందుబాటులో ఉంటున్నారు. ఏ సమయంలో వచ్చినా వారి సమస్యలు తెలుసుకోవటానికి.. నమోదు చేసుకోవటానికి ఇక్కడ కార్యాలయంలో ఎల్లవేళలా సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఇది కాకుండా ప్రతి మండలంలో పార్టీ కార్యాలయం ఉంటుంది. మండలానికో ఫైల్ నిర్వహిస్తారు. ఏ మండలంలో ఏ సమస్య ఉందో ఆయనకు తెలిసినంతగా యంత్రాంగానికి కూడా తెలియదు. అలా పక్కాగా దస్త్రాలు ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటాయి. అక్కడకు వచ్చి ప్రజలు సమస్యలు చెప్పుకునేలా ఏర్పాట్లు చేశారు. యువతకు కొండంత అండగా నిలుస్తారనే భరోసా ఉంది. క్రీడలు ఆడేవారికి అవసరమైన సామగ్రి ఇచ్చి మరీ ప్రోత్సహిస్తారు. నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం తన వంతు కృషి చేసి పెడతారు. ఇలా పుష్కర కాలంలో ప్రజలు మెచ్చిన నేతగా మన్ననలు పొందారు. ఎంతోమంది ఉద్ధండులను ఓడించిన ఆ నియోజకవర్గ ప్రజానీకం వరసగా మూడు సార్లు విజయాన్ని కట్టబెట్టారు. నియోజకవర్గ ప్రజలకు తలలో నాలుకగా యువతకు సాంబన్నగా సుపరిచితుడిగా మారిపోయారు. ఎవరి సిఫార్సులు లేకుండా తనను కలిసే అవకాశాన్ని ప్రజలకు కల్పించిన నేతగా గుర్తింపు పొందారు. ప్రతి ఊళ్లో ఏం జరిగినా వెంటనే తెలుసుకునేలా వేగులను ఏర్పాటు చేసుకుని ముందుకెళుతున్నారు.

క్షమించే గుణం కలిగిన నేతగా..రాజకీయాల్లో ఉండాల్సింది కక్ష సాధింపులు కాదు.. పట్టువిడుపు.. క్షమించే గుణం ఉండాలనేది సాంబన్న నినాదం. గత ఎన్నికల్లో (2024) తనను ఓడించాలని చెప్పి అప్పటి వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పెద్ద కుట్ర చేశారు. ఆకుట్రలో అధికారులు భాగస్వాములయ్యారు.తనను ఓడించాలని అధికారులతో కలిసి నాడు అధికార పక్షం ఏకంగా తెదేపా మద్దతుదారులు, సానుభూతిదారుల ఓట్లను పెద్ద మొత్తంలో తొలగించేందుకు పెద్ద కుట్ర జరిగింది. నాటి ఆ కుట్రలో భాగస్వాములైన యంత్రాంగాన్ని సైతం పన్నెత్తి మాట అనకుండా వదిలేశారు. నాటి ఉదంతాలను దృష్టిలో పెట్టుకుని ఉండి ఉంటే వారికి ఐదేళ్లు నరకం చూపించొచ్చు. కానీ ప్రజలకు సేవ చేయటమే ధ్యేయంగా పెట్టుకున్న ఆయన అధికారులు, ఉద్యోగులపై కక్ష సాధింపులకు దిగలేదు. దీన్నిబట్టి ఆయన నైజం.. వ్యవహారశైలి ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సార్వత్రిక ఎన్నికల వేళ మార్టూరులో గ్రానైట్ వ్యాపారులను అధికార వైకాపా భయభ్రాంతులకుగురిచేయటానికి యంత్రాంగాన్ని వ్యాపార సంస్థలపై దాడులకు పంపింది. ఆసమయంలో జోక్యం చేసుకుంటే తనకు రాజకీయంగా ఇబ్బంది ఉంటుందని.. కేసులు నమోదవుతాయని తెలిసినా ఏమాత్రం వెరవకుండా ఏం అక్రమాలకు పాల్పడ్డారని దాడులకు వచ్చారు. అందుకు ఒక విధానం ఉండదా? ముందస్తు నోటీసులు ఇచ్చారా అంటూ యంత్రాంగాన్ని ప్రశ్నించి వ్యాపారవర్గాలకు అండగా నిలిచారు.

కళ్లెదుంటే అభివృద్ధి ఛాయలుఈ పుష్కరకాలంలో నియోజకవర్గ రూపురేఖలు మారిపోయాయి. పూర్తిగా వ్యవసాయ ఆధారిత నియోజకవర్గంలో సాగు, తాగునీటి సౌకర్యం కల్పనకు ఎంతగానో కృషి చేశారు. ఉపాధి నిధులతో పెద్దఎత్తున చెరువుల్లో పూడికలు తీయించి నీటి వనరుల పెంపుదలకు చర్యలు తీసుకున్నారు. ఊరూరా చెక్‌డ్యాంల నిర్మాణాలు.. ప్రతి ఊరికి అనుసంధాన రహదారులు ఎన్నో నిర్మించారు. ఆసుపత్రుల నిర్మాణాలు వాటిల్లో సౌకర్యాలు బాగా పెంచారు. నల్లమాడ వాగు విస్తరణ.. గుంటూరు ఛానల్ పొడగింపునకు కాళ్లకు బలపం కట్టుకున్నట్లు వాటిసాధనకు నిరంతరం శ్రమిస్తున్నారు. మార్టూరుకు అంతర వలయ రహదారి నిర్మాణం చేపట్టేలా ఇప్పటికే అనుమతులు సాధించారు. చినగంజాంలో ఓడల తయారీ, మరమ్మతుల కేంద్రం సాధనకు శ్రమిస్తున్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి:జిల్లా ఎస్పీ తుషార్ డూడి

రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 25 : ప్రజాస్వామ్యం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ సూచించారు. జనవరి 25న శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందిచేత " ఓటర్ల ప్రతిజ్ఞ" చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1950 జనవరి 25న జాతీయ ఎన్నికల కమిషన్ ఏర్పడిందన్నారు. ఆ రోజునే జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదన్నారు. ప్రజాస్వామ్యం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను గ్రహించి మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు, తోటి స్నేహితులు ఓటు హక్కు వినియోగించుకోవడం పై అవగాహన కల్పించి





వారిలో చైతన్యం తీసుకు రావాల ని సూచించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ పోలీస్ అధికారులు, సిబ్బంది చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించినారు.

**ప్రతిజ్ఞ:**

భారత పౌరులమయిన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదా యాల ను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబె డ తామని మనతోపాటు ఎన్నికలు జరిగినప్పుడు ఓటు వేసేందుకు మన చుట్టుపక్కల వారిని కూడా తీసుకురావాలన్నారు. మతం, జాతి, కులం, వర్గ, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాం"ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారధి, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాస రెడ్డి ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్.సీ.సీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాపట్ల ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్ కు ఎక్సలెన్స్ ఇన్ ఎలక్టోరల్ రోల్ మేనేజ్మెంట్" అవార్డు

## అవార్డు గ్రహీత బాపట్ల ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 25 : 2024 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బాపట్ల జిల్లాలో సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేందుకు గత ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో "సమర్థ యాప్" రూపొందించిన బాపట్ల జిల్లా ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్ "ఎక్సలెన్స్ ఇన్ ఎలక్టోరల్ రోల్ మేనేజ్మెంట్" అవార్డు అందుకున్నారు. జనవరి 25 న శనివారం విజయవాడ నందు జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్టేటివ్ డైరెక్టర్ డా.నిమ్మగడ్డ రమేష్ కుమార్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సి.ఎస్. కె.విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. పురస్కారంలో భాగంగా రూ.15,000/- నగదు, మెమెంటో, ప్రశంశా పత్రం అంజేసినారు. "సమర్థ యాప్" వినియోగించి గత సార్వత్రిక ఎన్నికలలో




జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎక్కడ ఏ చిన్న అవాంఛనీయ ఘటన చోటు చేసుకున్న నిమిషాల వ్యవధి లోనే పోలీస్ అధికారులు సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకోవడం వల్ల సమస్య తీవ్రత పెరగకుండా ఆదిలోనే పరిష్కరించడం జరిగింది. బాపట్ల జిల్లాను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా "సమర్థ యాప్" ను ఎన్నికల కమిషన్ అమలులోకి తీసుకురావడం జరిగింది. "ఎక్సలెన్స్ ఇన్ ఎలక్టోరల్ రోల్ మేనేజ్మెంట్" అవార్డు అందుకున్న ఐటి కోర్ ఎస్.ఐ ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ కవాతు రిహార్సల్స్

## పోలీసు జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది
## ప్రతి ఒక్కరు నీటి టర్న్ అవుట్ పాటించాలి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి

రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 25 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ కవాతు రిహార్సల్స్ ను అద్భుతంగా నిర్వహించారని ఎస్పీ తుషార్ డూడి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్పీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఈ రిహార్సల్స్ కార్యక్రమంను ఏ. ఆర్ డిఎస్పి విజయసారథి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎస్పీ





జాతీయ పతాకము ఎగరవేసి జండా వందనం సమర్పించారు. పరేడ్ కమాండర్ గా ఆర్ ఐ మౌలాలుద్దీన్ వ్యవహరించారు. అనంత మీ ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు సిబ్బంది ఎన్సిసి విద్యార్థులు పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కనుల పండుగగా ఉందన్నారు. పోలీసు జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందన్నారు. నేడు గణతంత్ర దినోత్సవం వేడుకలలో కవాతు మరింత అద్భుతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణతో వ్యవహరిస్తూ నీట్ టర్న్ అవుట్ తో హాజరవ్వాలని ఆదేశించారు. ఇక టైగర్, షాడో, బిట్టు, చెర్రీ అను పోలీసు జాగిలాలతో ఆర్ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెరేడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టైగర్ జాగిలం అతిథికి గౌరవ వందనం సమర్పించి బొకే ఇచ్చిన విధానం, షాడో జాగిలం వాసన ద్వారా వస్తువులను కనిపెట్టిన విధానం, ఫైర్ జంప్ విన్యాసాల నిర్మించిన విధానం, బిట్టు జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్స్ గుర్తించిన విధానం ఆకట్టుకున్నాయి. కార్యక్రమ ంలో అడిషనల్ ఎస్పి టి.పి. విట్టలేశ్వర్, ఎస్బి ఇన్స్పెక్టర్ జి నారాయణ, వెల్ఫేర్ ఆర్ ఐ శ్రీనివాసరెడ్డి, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం

రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 25 : భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం. ఒక ఆశాదీపంగా తరతరాల వారికి దారి చూపుతుంది. సమస్త సమస్యలకు పరిష్కారం అందిస్తుంది. సమున్నత జీవితానికి స్ఫూర్తినిస్తుంది. స్వేచ్ఛ, సమానత్వాలకు పెద్దపీట వేస్తుంది. సౌభ్రాతృత్వం, సమన్యాయాలను ప్రబోధిస్తుందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూనరాణి అన్నారు. అగ్రానోమి ఆచార్యులు డాక్టర్ ఎం.శ్రీరేఖ ప్రసంగిస్తూ విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తి అలవారుచుకో వాలన్నారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవడానికి, వాటిని ముందుకు తీసుకువెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. రాజ్యాంగ నీతిని పాటిస్తూ, అందరూ రాజ్యాంగానికి విధేయులై ఉండాలని కోరారు. రాజ్యాంగ 75 వసంతాల వేడుకలు శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో వ్యవ సాయ కళాశాలలో జరిగాయి. విద్యా ర్థులు రాజ్యాంగ పీఠికను పఠించి, ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాజ్యాంగం పై నిర్వహి ంచిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహు మతులు అందజేశారు. సభలో తెలు గుకీర్తి జాతీయ పురస్కారం అందుకొన్న రచయిత అడుసుమల్లి మల్లికా ర్జునను ఫోరం తరుపున సన్మానించారు. కార్యక్రమం లో అధ్యాపకులు డాక్టరు అక్షయ్, చిత్రకారుడు జీవి, నాయకులు కరణం రవీంద్ర, సహదేవుడు, గురజాల శ్రీనివాసరావు, చినభూషనం పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనికీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్




**(మొదటి పేజీ తరువాయి)**

(మొదటి పేజీ తరువాయి)

సారించాలని ఆదేశించారు. నిక్కచ్చిగా విద్యార్థుల హాజరు ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలంటే అధిక పోషకాలున్న బలవర్ధకమైన ఆహారం అందించాలని సూచించారు. అదే ప్రాంగణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధ్యాహ్న భోజనం వడ్డింపును పరిశీలించారు. విద్యా బోధనపై ఆరా తీశారు. తరగతి గదుల ఆరుబయట భోజనం చేస్తున్న విద్యార్థినీలతో కలెక్టర్ మాట్లాడారు. మధ్యాహ్న భోజనం వడ్డింపు, అన్నం, కూరలు రుచిగా ఉన్నాయా లేదా అంటూ విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఈవో పురుషోత్తం, ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీమా, తదితరులు ఉన్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లలకు జుబ్బాలు పంపిణీ చేసిన జనసేన నాయకులు




రాయల్ జర్నలిజం (చీరాల) జనవరి 25 : చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ అవసరం ఉన్న చిన్న మేసేజ్ పెడితే అందుబాటులో ఉండి తమ వంతు సహకారం అందిస్తామని చీరాల నియోజకవర్గ జనసేన నాయకులు అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సుపర్నెంట్ సుభాషిణి మాట్లాడుతూ చీరాల నియోజక వర్గంలో సేవ దృక్పథం కలిగిన నాయకులు వుండడంతో ఆసుపత్రిలో చిన్న పాటి సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధిలో పాలు పంచుకుంటున్న జన సేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జన సేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో చీరాల శాసన సభ్యులు మాలకొండయ్య ఆలోచనలతో ఉమ్మడి ప్రభుత్వ అండదండలతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి, జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు,అనుమకొండ కిషోర్,తన్నీరు ప్రసాద్,రాము, సుబ్రమణ్యం, విజయ భాస్కర్, వీర మహిళలు వీరమ్మ,తోట కోటేశ్వరి,నాగలక్ష్మి, అరుణ, పాల్గొన్నారు.

# పెట్టుబడులే లక్ష్యంగా సీఎం దావోస్ పర్యటన



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 25 : పెట్టుబడిదారులకు రాష్ట్ర పరిస్థితులపై అవగాహన కల్పించి ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగినదని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు అన్నారు. శనివారం ఆయన నివాసంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో దూరం చేసుకున్న పెట్టుబడిదారులను రాష్ట్రం వైపు ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా దావోస్ పర్యటన చంద్రబాబు నాయుడు విజయవంతం చేశారని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని ఆయన అన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# మీర్‌పేట్ మాధవి హత్య కేసు.. కుక్కర్‌లో కాదు బకెట్‌లో హీటర్‌తో ఉడికించాడు!

హైదరాబాద్: మీర్‌పేట్ గృహిణి హత్య కేసులో రోజుకో కొత్తకోణం వెలుగు చూస్తోంది. యువతి మోజులో భార్యను అడ్డు తొలగించుకునేందుకు నిందితుడు గురుమూర్తి ఉన్మాదిగా మారాడు. భార్య వెంకటమాధవిని హత్య చేసి ఆనవాళ్లు దొరక్కుండా మృతదేహాన్ని నరికి ముక్కలు చేశాడు. అనంతరవ వాటిని ఉడికించి ఎముకలను పొడిగా మార్చి చెరువులో పడేయడంతో కేసు ఛేదన పోలీసులకు సవాల్‌గా మారింది. ఆ మృతదేహం ఆనవాళ్ల కోసం పోలీసులు ఐదు రోజులుగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన హైదరాబాద్‌లోని మీర్‌పేట్‌లో మాజీ సైనికుడు భార్య వెంకట మాధవి హత్య కేసు మిస్టరీని పోలీసులు దాదాపు ఛేదించారు. ఈ కేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. భార్యను తానే చంపానని.. ఆధారాలుంటే అరెస్ట్ చేసుకోండని విచారణలో సవాల్ విసిరిన నిందితుడు గురుమూర్తి ఆటకట్టించారు పోలీసులు. కేసు నుంచి తప్పించుకోడానికి మాజీ సైనికుడు పకడ్బందీగా ప్లాన్ చేయడంతో పోలీసులకు సవాల్‌గా మారింది. భార్య మాధవి మృతదేహాన్ని గురుమూర్తి ముక్కలుగా నరికి, వాటిని కుక్కర్‌లో ఉడికించినట్టు తొలుత భావించారు. కానీ, బకెట్ నీళ్లలో ముక్కలు వేస్తూ హీటర్ పెట్టి విడతల వారీగా ఉడికించినట్టు తాజాగా వెల్లడైనట్టు తెలిసింది. ఆ తర్వాత అవశేషాలను మీర్‌పేట చెరువులో పడేసి.. ఎక్కడా చిన్న ఆధారం కూడా దొరక్కుండా ఇల్లంతా శుభ్రం చేశాడు.అత్యాధునిక 'బ్లూ రేస్ టెక్నాలజీ'తో ఆ ఇంట్లో మాంసం, రక్తం ఆనవాళ్లను గుర్తించిన పోలీసులు.. గురుమూర్తే అసలు నిందితుడని నిర్ధారణకు వచ్చారు. మృతదేహాన్ని నరకడానికి ఉపయోగించిన కత్తి, చెక్క మొద్దును ఎక్కడి నుంచి తీసుకొచ్చాడు? ఆ కత్తిని ఏం చేశాడు? అనేది ఇంకా తెలియాల్సి ఉంది.కొన్నాళ్ల కిందట బంధువుల ఇంట్లో జరిగిన వేడుకలో అత్తమామలు తనతో వ్యవహరించిన తీరును గురుమూర్తి తీవ్ర అవమానకరంగా భావించాడు. దానిని మనసులో ఉంచుకుని అవకాశం దొరికినప్పుడల్లా మాధవితో తరుచూ గొడవపడేవాడు. ఈ క్రమంలో సంక్రాంతి పండుగ కోసం భార్య, తన ఇద్దరు పిల్లలతో కలిసి నగరంలో ఉండే తన సోదరి ఇంటికి వెళ్లాడు. అక్కడే ఈ కుటుంబం పండుగ జరుపుకుంది. పిల్లలకు సెలవులు కావడంతో వారిని సోదరి ఇంటి దగ్గర వదిలేసి.. జనవరి 14న సాయంత్రం గురుమూర్తి, మాధవి తిరిగొచ్చారు. ఆ మర్నాడు రాత్రి మాధవితో గొడవపడిన గురుమూర్తి.. ఆమెను కొట్టి విసురుగా తోసేయడంతో కిందపడి అక్కడికక్కడే మృతిచెందింది.దీంతో కంగారుపడిపోయిన గురుమూర్తి, కేసు తనపై రాకుండా మృతదేహాన్ని మాయం చేయాలనుకున్నాడు. ఈ క్రమంలో యూట్యూబ్‌లో రాత్రంతా వీడియోలు చూసి జనవరి 16న ఉదయం భార్య మృతదేహాన్ని బాత్‌రూమ్ వద్దకు లాక్కెళ్లాడు. అక్కడ చెక్క మొద్దుపై మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికాడు. ఆ రోజంతా అదే పనిలో ఉన్న నిందితుడు.. రాత్రికి ఆ ముక్కల్ని బకెట్‌లో వేసి హీటర్‌తో ఉడికించాడు. అనంతరం వాటిని మూటగట్టి మీర్‌పేట పెద్ద చెరువులో పడేశాడు.అక్కడ నుంచి తిరిగొచ్చిన తర్వాత ఆధారాలు దొరక్కుండా ఇల్లంతా శుభ్రం చేశాడు.ఇంటి యజమాని కుటుంబంతో సహా బెంగళూరులో ఉండటం, పిల్లలు సోదరి ఇంట్లో ఉండటంతో గురుమూర్తికి కలిసొచ్చింది. జనవరి 17న మాధవి తల్లిదండ్రులకు ఫోన్ చేసి.. తనతో గొడవపడి అలిగి ఇంట్లోంచి వెళ్లిపోయిందని చెప్పాడు. దీంతో మాధవి తల్లి సుబ్బమ్మ మీర్‌పేటకు వచ్చి.. అల్లుడితో కలిసి బంధువులు, తెలిసినవారి ఇళ్లలో వాకబు చేసింది. ఆ మర్నాడు అల్లుడితో కలిసి వెళ్లి మీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు.రంగంలోకి దిగిన పోలీసులు.. ఆ ఇంటికి సమీపంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. గురుమూర్తి చెప్పినట్లుగా.. మాధవి ఇంట్లోంచి వెళ్లినట్లు ఎక్కడా ఆధారాలు లభించలేదు. అతడిపైనే పోలీసులకు అనుమానం రావడంతో అదుపులోకి తీసుకుని విచారించారు. తానే భార్యను చంపినట్లు ఒప్పుకున్నాడు. కానీ, బలమైన ఆధారాలు లభించకపోవడంతో బ్లూరేస్ టెక్నాలజీ సాయం తీసుకున్నారు. బాత్రూమ్‌లో, గదిలో ఉన్న దుస్తులపై, మృతదేహాన్ని ముక్క లు చేసిన చెక్క మొద్దుపై కంటికి కనిపించని మానవ అవశేషాలు టెక్నాలజీ ద్వారా లభించాయి. శాస్త్రీయ ఆధారాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.గురుమూర్తిపై హత్య కేసు నమోదు చేసిన పోలీసులు... శనివారం రిమాండ్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. నిందితుడు ఇచ్చిన సమాచారంతో మీర్‌పేట పెద్దచెరువులో పోలీసులు గాలించారు. మృతదేహానికి సంబంధించిన మాంసం ముద్దలను గుర్తించినట్లు కూడా తెలిసింది.కాగా, భార్య మాధవి బంధువుల అమ్మాయితో గురుమూర్తి సంబంధం పెట్టుకున్నట్టు తెలుస్తోంది. ఈ విషయమ్మై మూడేళ్ల కిందటే గొడవ జరగడంతో ఇరువురూ తమ స్వగ్రామానికి వెళ్లడం మానేశారు. ఒకే గ్రామానికి చెందినవారు కావడంతో పండగలు, వేడుకలకు వెళ్లలేకపోతున్నామని భార్యాభర్తలు తరుచూ దీనిపై గొడవపడినట్టు వెలుగులోకి వచ్చింది. తనను సొంతూరికి దూరం చేసిందని కక్షగట్టి, ఆ యువతిని పెళ్లిచేసుకోడానికే భార్యను గురుమూర్తి హత్యచేశాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

# నీతి ఆయోగ్ రాష్ట్రాల ఆర్థిక ఆరోగ్య డేటా.. తెలంగాణ స్థానం ఎంతంటే?

హైదరాబాద్: రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులకు సంబంధించి నీతి ఆయోగ్ కీలక నివేదికను వెలువరించింది. 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అర్వింద్ పనగాఢియాతో కలిసి నీతి ఆయోగ్ వైస్ ప్రెసిడెంట్, సీఈఓలు శుక్రవారం ఈ నివేదికను విడుదల చేశారు. ఇప్పటికైనా మూలధన వ్యయ సామర్థ్యాన్ని పెంచుకోవాలని, ఖర్చులు సమర్థంగా నిర్వహించాలని రాష్ట్రాలకు సూచించింది. కట్టుదిట్టమైన ఆర్థిక క్రమశిక్షణతో వనరులను పెంచుకోవాలని నీతి ఆయోగ్ హెచ్చరించింది. ఈ జాబితాలో దక్షిణాది రాష్ట్రాల దిగువకు పడిపోయాయి. దేశంలోని పలు రాష్ట్రాల ఆర్థిక ఆరోగ్య స్థితిగతులను విశ్లేషిస్తూ నీతి ఆయోగ్ శుక్రవారం విడుదల చేసిన నివేదికలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ 8వ స్థానంలో నిలిచింది. మొత్తం 18 రాష్ట్రాలకు గానూ తెలంగాణ 43.6 స్కోరుతో 8వ స్థానంలో నిలిచినట్టు నివేదించింది. కాగ్, ఆర్బీఐతో పాటు వివిధ సంస్థల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా నీతి ఆయోగ్ ఈ నివేదికను రూపొందించింది. ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 16వ ఆర్థికసంఘం అధ్యక్షుడు అరవింద్ పనగడియా, నీతిఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్‌బేరి, సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం సంయుక్తంగా ఈ నివేదికను విడుదల చేశారు.ఈ ర్యాంకింగ్‌లో ఒడిశా 67.8 శాతం స్కోరుతో తొలిస్థానంలో నిలవగా.. 10.7 స్కోరుతో పంజాబ్ అట్టడుగు స్థానం సాధించింది. ఒడిశా తర్వాతి స్థానంలో ఛత్తీస్‌గఢ్, గోవా, ఝార్ఖండ్, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, తెలంగాణ నిలిచాయి. 2014-15 నుంచి 2021-22 మధ్యకాలంలో సగటున 36.2 మార్కులతో తెలం గాణ 9వ ర్యాంకులో ఉండగా... 2022-23లో 43.5 మార్కు లతో 8వ స్థానానికి ఎగబాకింది. ఖర్చుల నాణ్యతలో 12, ఆదాయ సమీకరణలో 2, ఆర్థిక హేతుబద్ధత, రుణ సూచికల విభాగంలో 9వ స్థానాల్లో నిలిచింది.అయితే, మూలధన వ్యయం నికరంగా, జీఎస్డీపీ నిష్పత్తితో పోల్చి చూసి నప్పుడు తగ్గింది. తెలంగాణ మొత్తం వ్యయంలో మూలధన వ్యయం 2018-19లో 17.6 శాతం ఉండగా, 2022-23 నాటికి అది 9.3 శాతానికి పడిపోయింది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ 20.9 మార్కులతో కింది నుంచి రెండో స్థానంలో నిలిచింది. అలాగే, మిగతా రాష్ట్రాలతో పోలిస్తే విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు కూడా తక్కువగా ఉన్నాయి. వైద్యరంగంపై 2018-19లో 4.67 శాతం ఖర్చు చేయగా, 2022-23 నాటికి ఇది 4.57%కి తగ్గిపోయింది. ఆ ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ అప్పుల వృద్ధిరేటు 11.9% నుంచి 19.1% మధ్యలో నమోదైంది. ప్రభుత్వ రుణాలపై చెల్లించే సగటు వడ్డీ రేటు తగ్గింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో 8.6 శాతం ఉండగా, 2022-23నాటికి అది 7.6%కి తగ్గింది. రాష్ట్రానికి సమకూరే ఆదాయంలో ప్రధాన వాటా రుణాలు, వాటిపై వడ్డీ చెల్లింపులకు కేటాయిస్తున్నారు. 2018-19లో ఇందుకోసం రూ.12,586 కోట్లు కేటాయించగా.. 2022-23 నాటికి రూ.21,821 కోట్లకు (73%) పెరిగింది. రెవెన్యూ వ్యయంలో నూ అప్పులు, వడ్డీల వాటా అత్యధికంగా ఉంది.కాగా, ఏపీ, హర్యానా, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్ గట్టి ఆర్థిక సవా ళ్లను ఎదుర్కొంటున్నాయని నీతి ఆయోగ్ నివేదిక పేర్కొంది. ఈ రాష్ట్రాలకు పెద్దఎత్తున చేయూత ఇవ్వాలని సూచించిందింది.

# ఓటు అనేది వజ్రాయుధం...

## ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటును వినియోగించుకోవాలి:జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 25 : దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1950 సంవత్సరం జనవరి 25వ తారీఖున కేంద్ర ఎన్నికల సంఘు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.ప్రపంచ జనాభా సుమారు 820 కోట్లు ఉంటుందన్నారు. భారతదేశంలో ఓటర్లు సంఖ్య 100 కోట్లుగా ఉందన్నారు. అందుకే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పిలవబడుతుందన్నారు. ఇంతమంది ఓటర్లు ఉన్నప్పటికీ వారి అందరిని ఓటర్లుగా నమోదు చేయడంలో, నవీకరించడంలో, ఎన్నికలు నిర్వహించ డంలో అతిపెద్ద కార్యక్రమాన్ని ఎలక్షన్ కమిషన్ నిర్వహిస్తుందన్నారు. గత 75 సంవత్సరాలుగా భారతదేశంలో ఎన్నికల కమిషన్ ఇంత పెద్ద బాధ్యతను నిర్వహిస్తుందన్నారు. జిల్లాలో రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ మరియు ఇతర శాఖల ద్వారా నిర్వహించబడుతుందన్నారు. రెవెన్యూ శాఖ పై ఎన్నికల విధుల కార్యక్రమం చాలా పెద్ద బాధ్యతగా ఉందన్నారు. పని ఒత్తిడి ఉంటుందన్నారు. అది ఒక యుద్ధం లాంటిదని అన్నారు. ఇంత పెద్ద బాధ్యత నిర్వహిస్తున్న సంబంధిత శాఖల అధికారులను, సిబ్బందిని అభినందించారు. భారతీయులు దాదాపు 1000 సంవత్సరాలు బానిసలుగా పరాయిపాలనలో మగ్గిపోయారని అన్నారు. మనం ఎంతో మంది మహనీయుల కృషి, బలిదానాల నడుమ స్వాతంత్ర్యన్ని పొందగలిగామని అన్నారు. మన దేశాన్ని ప్రజాస్వామ్య దేశంగా ప్రకటించుకున్నామని అన్నారు. ప్రజాస్వామ్య దేశంగా ప్రకటించుకున్న తర్వాత చాలా అభివృద్ధి చెందిన దేశాలు మన దేశం ప్రజాస్వామ్య దేశం కాదు కదా, ఒక దేశం గానే మనలేరని జోష్యం చెప్పారని అన్నారు. వాటిని నిజం కాదని నిరూపిస్తూ 75 సంవత్సరాలు పరిణవెల్లి, మనం ఎంతో గొప్పగా ఎలక్షన్ కమిషన్ విధులు గాని, ఎలక్షన్ వ్యవస్థను గాని, చాలా బాగా చేసుకునే స్థాయికి మన దేశం వచ్చిందన్నారు. గతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే ఓటర్ల



జాబితాను నవీకరణ చేయడం జరిగేదన్నారు. ఇటీవల కాలంలో బై ఎలక్షన్స్, పార్లమెంట్ గాని, అసెంబ్లీ గాని రద్దు అయిన పరిస్థితుల దృష్ట్యా ప్రతి సంవత్సరం ఓటర్ల జాబితా నవీకరణ చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించిందన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 సంబంధించి, ప్రక్రియ 27 అక్టోబర్ 24న మొదలై డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ 29 అక్టోబర్ 24న పబ్లిష్ చేయడమైనదని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను 29 అక్టోబర్ 24 నుండి 28 నవంబర్ 24 వరకు స్వీకరించడం జరిగిందన్నారు. వచ్చిన అర్జీలను 1 జనవరి 25 నాటికి పరిశీలించి 6 జనవరి 25 న తుది జాబితాను విడుదల చేయడమైనదని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 2024 జనవరి నాటికి మొత్తం ఓటర్ల సంఖ్య 12,91,065 గా ఉందన్నారు. ఇందులో 2078 మంది ఓటర్లను వివిధ కారణాలతో తొలగించామన్నారు. 2025 నాటికి మొత్తం ఓటర్ల సంఖ్య 12,90,986 గా ఉందన్నారు. ఇందులో కొత్తగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలతో కలిపి 2000 మందిని ఓటర్లను చేర్చడం జరిగిందన్నారు. మొత్తం జాబితాలో 79 ఓట్లు తగ్గాయన్నారు. 0.01% శాతం తగ్గుదల నమోదయిందని అన్నారు. 18 నుండి 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారిని 781 మందిని కొత్తగా చేర్చామని అన్నారు. ఇంకా కొంత మందిని చేర్చాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లు ప్రలోభాలకు పాల్పడకుండా ఉండాలన్నారు. ఓటర్ల జాబితా నవీకరణలో, గతంలో జరిగిన ఎన్నికల సమయంలో పనిచేసిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాల్లో, వ్యాసరచన పోటీల్లో పాల్గొని విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అందరూ నాయకులు ప్రజల్లో నుండే వస్తారన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల్లో పాల్గొనే హక్కు, అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తీసుకునే నిర్ణయాలు, విధివిధానాలు, ప్రజల సంక్షేమం కోసమే పథకాలు అమలు చేస్తుందన్నారు. ఓటింగ్ ప్రక్రియ ప్రధానమన్నారు. ఈ మూడు సక్రమమైన పద్ధతిలో అమలు జరిగితే ప్రజాస్వామ్యం నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు విలువను తెలుసుకుని, ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుం టున్నా మని అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో, నియోజకవర్గాలలో, ప్రతి పోలింగ్ కేంద్రంలో దేశవ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఓటర్ల జాబితాలో వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా వ్యాప్తంగా బూత్ లెవెల్ అధికారులు, సూపర్ వైజర్లు, తాసిల్దార్లు, ఈఆర్ఓలు అన్ని దరఖాస్తులను పరిశీలించి 2025 సంవత్సరమునకు సంబంధించి ఓటర్ల జాబితా నవీకరణ పూర్తి చేశారన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారు ఇంకా ఓటర్లుగా నమోదు కావాల్సి ఉందన్నారు. అందరూ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# రంగంలోకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. రోడ్డు పనులు ప్రారంభం

అమరావతి :ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తితో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత స్వయంగా రంగంలోకి దిగారు. రోడ్డు సరిగా లేదని కొన్ని రోజుల క్రితం.. పవన్ కళ్యాణ్‌ను ఎమ్మెల్యే కలిశారు. దీంతో ఆ విషయంలో చొరవ చూపిన డిప్యూటీ సీఎం.. అందుకు సంబంధించిన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే అధికారులు రంగంలోకి దిగి.. చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. గుంటూరు జిల్లా నరసరావుపేట నియోజక వర్గంలోని కోటప్పకొండ అంటే తెలియనివారు ఉండరు. ఏటా శివరాత్రి సందర్భంగా నిర్వహించే కోటప్పకొండ తిరునాళ్లకు ఎక్కడెక్కడి నుంచో భక్తులు తరలివస్తారు. అయితే ఈ ఏడాది కూడా కోటప్పకొండ తిరునాళ్ల మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కోటప్పకొండకు వెళ్లే మార్గంలో రోడ్డు సరిగా లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ విషయం కాస్తా.. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు దృష్టికి వెళ్లింది. ఆయన.. కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా ఆ విషయాన్ని ఏపీ డిప్యూటీ సీఎంను



కలిసి వివరించారు.అయితే ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు.. చేసిన విజ్ఞప్తికి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ చొరవతో కోటప్పకొండ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. మొత్తం రూ.3.9 కోట్లతో కోటప్పకొండ రహదారి నిర్మాణ పనులను అధికారులు చేపట్టారు. వచ్చే నెల 26వ తేదీన మహా శివరాత్రి పండగ ఉన్న నేపథ్యంలో కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తుల కోసం ఈ పనులు ప్రారంభించారు.సరైన రోడ్డు లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని ఉప ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే గత నెలలో తీసుకురావచ్చారు. దీంతో అప్పట్లో ఎమ్మెల్యే ప్రతిపాదనపై తక్షణమే స్పందించిన డిప్యూటీ సీఎం రూ. 3.9 కోట్ల నిధులతో 8 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అయితే కోటప్పకొండ తిరునాళ్లకు సమయం ఆసన్నం అవుతున్న నేపథ్యంలో.. రోడ్డు నిర్మాణ పనులు వేగంగా చేయాలని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలోనే శుక్రవారం నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు.. మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకుని పవన్ కళ్యాణ్‌ను కలిశారు. కోటప్పకొండ రహదారి పనులకు నిధులు కేటాయించి.. మహా శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చేసినందుకు పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. వచ్చే నెలలో జరగనున్న కోటప్పకొండ తిరునాళ్లకు రావాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే అరవింద్ బాబు ఆహ్వానం అందించారు. అందుకు పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు.

రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

# పట్టాలెక్కిన అమరావతి పనులు.. ఏపీ రాజధాని ఎప్పటి వరకు పూర్తి అవుతుందంటే?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేస్తామంటోంది కూటమి ప్రభుత్వం. అమరావతి నిర్మాణ పనులు వచ్చేనెలలోనే ప్రారంభం కానున్నాయి. అన్నిరకాల పనులకు ఇప్పటికే నిధులను సమకూర్చామంటోంది సర్కార్.రాజధాని అమరావతి టెండర్ల ప్రక్రియను నెలాఖరులోపు పూర్తిచేస్తామని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 40 పనులకు టెండర్లు పూర్తి చేస్తామని అన్నారు. ఫిబ్రవరి రెండో వారంలోనే క్యాపిటల్ సిటీ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు.రాజధాని ప్రాంతంలో పర్యటించిన మంత్రి.. హైకోర్టు రాఫ్ట్ ఫౌండేషన్ దగ్గర నీట పంపింగ్‌ను, నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలించారు. ఏపీ అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి.. మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్‌గా మార్చాలని డిజైన్లు రూపొందించామని మంత్రి తెలిపారు. రాష్ట్ర స్థాయి అధికారులందరూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్‌లు డిజైన్ చేశామని మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతి పనుల్లో రాజీ పడేదిలేదన్న మంత్రి.. ఏపీ రాజధానిని ప్రపంచంలో టాప్-5లో ఒకటిగా నిలుపుతామని స్పష్టం చేశారు.

# అల్లూరి జిల్లా అరకులో చలి ఉత్సవాలు

అమరావతి :అరకు అందాలను చూసేందుకు రెండు కళ్లు చాలవు. పొగమంచుతో ఆకాశమంతా వెండిమబ్బులు దర్శనమిస్తాయి. అక్కడి వాతావరణమంతా ఆహ్లాదకరంగా ఉంటుంది. అరకు, లంబసింగి, వంజంగిలో మంచు మేఘాలను చూస్తుంటే ఆకాశమే దిగివచ్చిందా అన్నట్టు కనిపిస్తోంది. ఇలాంటి అందమైన ప్రాంతంలో కోల్డ్ ఫెస్టివల్ నిర్వహిస్తోంది ఏపీ సర్కార్ .జనవరి 31 నుంచి మూడు రోజులపాటు అరకులో కోల్డ్ ఫెస్టివల్ జరగనుంది. దీనికి సంబంధించి చలి ఉత్సవం పేరుతో పోస్టర్లు విడుదల చేశారు జిల్లా కలెక్టర్, అధికారులు. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ అరకు లోయకు చేరుకొని కోల్డ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. దేశంలో ఉన్న గిరిజనుల సాంప్రదాయాలు, ఆచారాలను ఉత్సవాల ప్రాంగణంలో ప్రదర్శించేందుకు అనుమతిచ్చారు. స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు స్థలాలను కేటాయించారు. 31న ఈవెంట్‌కు ముందు, మారథాన్, స్పోర్ట్స్ ఈవెంట్‌లు.. పెయింటింగ్, రంగోలిలో పోటీలు కూడా ప్లాన్ చేశారు.చలి ఉత్సవాల్లో భాగంగా పారా గ్లైడింగ్‌ను ఏర్పాటు చేశారు. పర్యాటకులకు పారాగ్లైడింగ్‌తో పాటు అడ్వెంచర్ గేమ్స్‌ను అందుబాటులోకి తెస్తామంటున్నారు అధికారులు. అరకు లోయను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ఐటీడీఏ అధికారులు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్ వలలో చిక్కిన మరో యువకుడు.. కలకలం సృష్టిస్తున్న సూసైడ్ నోట్!



అమరావతి :బెట్టింగ్ కాదది..బ్లాక్‌హోల్..! లోపలికి వెళ్లడమే తప్ప..బయటకు రావడమన్నదే ఉండదక్కడ. వందలు, వేలతో మొదలైన మాయా జూదం..చూస్తుండగానే లక్షలకు చేరుతోంది. ఆపై అప్పుల ఊబిలో చిక్కుకుని.. జేబులు గుల్లవుతాయి. అత్యాశతో కొందరు.. వ్యసనాల బారిన పడి మరికొందరు..ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి నిండు జీవితాలను బలిచేసుకుంటున్నారు. తమతో పాటు తమ కుటుంబాలను సైతం బలిపీఠం ఎక్కిస్తున్నారు.ఆత్మకూరు పట్టణానికి చెందిన నిరంజన్ వలి అనే యువకుడు బజాజ్ ఫైనాన్స్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. మంచి జీతం బాగానే ఉందనుకున్న సమయంలో బెట్టింగ్ యాప్‌లకు బానిస అయ్యాడు. అందులో పూర్తిగా కూరుకుపోయి సూసైడ్ లెటర్ రాసి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బెట్టింగ్ యాప్ ద్వారా 13 లక్షల రూపాయలు పోగొట్టుకోవడంతో తాను సూసైడ్ చేసుకుంటున్నానంటూ 6 పేజీల లెటర్ రాసి మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని ఇంటి నుండి పోయాడు. దీంతో కంగారుపడ్డ తల్లిదండ్రులు బంధువులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.అయితే ఆ యువకుడు రాసిన లెటర్ ప్రకారం బెట్టింగ్ యాప్ లకు బానిసను అయ్యానని బెట్టింగ్ వల్ల తీవ్ర అప్పులు చేయడం వల్ల గతంలో పలుమార్లు తన తండ్రి అప్పులు తీర్చాడని పేర్కొన్నాడు. మళ్లీ అప్పులు చేశానని తన తండ్రికి మొహం చూపించలేకనే వెళ్లిపోతున్నట్లు తెలిపాడు. అంతేకాకుండా బంధువులు, కస్టమర్ల దగ్గర ఉన్న బజాజ్ కార్డులలో వారికి తెలియకుండా డబ్బులు తీసుకుని నెల నెల చెల్లిస్తున్నానని వెల్లడించాడు. అయితే ఒక్క నెల చెల్లించకుండా కస్టమర్లకు ఫోన్ వెళుతుందని, అప్పుడు కస్టమర్కు తెలియకుండా డబ్బులు వాడుకున్న సంగతి వారికి తెలుస్తుందని మదనపడ్డాడు. ఇక జైలు శిక్ష పడుతుందని, ఈ బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని రాశాడు. అలాగే ప్రతి నెల ఎల్ఐసీ చెల్లిస్తున్నానని, చనిపోయిన తర్వాత వచ్చే ఎల్ఐసీ డబ్బులు అందరూ అప్పులు తీర్చాలని లెటర్‌లో రాసి ఇంటి నుండి వెళ్లిపోయాడు. ఏడు నెలల క్రితం నిరంజన్ వలికి వివాహం అయింది. ప్రస్తుతం భార్య గర్భవతిగా ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిరంజన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# పవన్ కు ఢిల్లీ పిలుపు, కీలక ప్రతిపాదన- బీజేపీ మార్క్ గేమ్..!



అమరావతి :ఏపీ రాజకీయాల్లో కొత్త గేమ్ మొదలైంది. ఢిల్లీ కేంద్రంగా వేగంగా సమీకరణాలు మారుతున్నాయి. వైసీపీ లో నెంబర్ టూ గా ఉన్న విజయ సాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. ఈ నిర్ణయం వెనుక ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకున్నాయి. సాయిరెడ్డి రాజీనామాతో బీజేపీ ఆపరేషన్ ఏపీ మొదలు పెట్టింది. కూటమిలో ఉంటూనే బలం పెంచుకోవటం కోసం మెగా వ్యూహం అమలు చేస్తోంది. అందులో భాగంగా పవన్ కు ఢిల్లీ పిలుపు వచ్చినట్లు సమా చారం. కీలక ప్రతిపాదనకు సిద్దమైంది. పవన్ అంగీకరిస్తే రెండు రోజుల్లో రాజకీయంగా కీలక నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.

**పవన్ తో మంత్రాంగం** : ఏపీలో ఎదగటానికి ఇదే సరైన సమయంగా బీజేపీ ఢిల్లీ నాయకత్వం భావిస్తోంది. ఇందుకోసం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. వైసీపీ లో కీలక నేత విజయ సాయిరెడ్డి రాజ్యసభకు రాజీనామా.. రాజకీయాలకు గుడ్ బై చెప్పటం వెనుక అనేక ఆసక్తికర అంశాలు చోటు చేసుకున్నాయి. సాయిరెడ్డి తరువాత మరో ఇద్దరు వైసీపీ ఎంపీలు రాజీనామాకు సిద్దంగా ఉన్నారు. వీరు బీజేపీలోకి వెళ్లేందుకు రూట్ క్లియర్ అయింది. అధికారిక నిర్ణయమే మిగిలి ఉంది. ఇక, సాయిరెడ్డికి 2028 వరకు ఎంపీగా రాజ్యసభలో పదవీ కాలం మిగిలి ఉంది. ఈ సీటు కూటమికే దక్కనుంది. ఇదే సమయంలో పవన్ ఢిల్లీ టూర్ రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది.

**బీజేపీ మెగా స్కెచ్** : అయితే, ఏపీలో బీజేపీ బలోపేతం కోసం పార్టీ నాయకత్వం మెగా బ్రదర్స్ వైపు చూస్తోంది. ఇందు కోసం పవన్ తో మైత్రి కొనసాగిస్తూనే.. పవన్ ముందు కీలక ప్రతిపాదనలు చేస్తోంది. ఏపీ బీజేపీకి కొత్త అధ్యక్షుడి విషయంలోనూ బీజేపీ కొత్త లెక్కలతో ముందుకు వెళ్తోంది. ఏపీకి కేంద్రం నుంచి అందుతున్న సాయం గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ.. సానుకూలత పెంచుకునే విధంగా వ్యూహం అమలు చేస్తోంది. చిరంజీవికి ఇప్పటికే బీజేపీ తమ ఆఫర్ ఏంటో స్పష్టం చేసినా.. ఇంకా మెగాస్టార్ నుంచి సానుకూల నిర్ణయం రాలేదు. దీంతో, ఇప్పుడు ఏపీ రాజకీయాల పైన పవన్ పైనే ఎక్కువగా బీజేపీ ఆశలు పెట్టుకున్నట్లు స్పష్టం అవుతోంది.

**బీజేపీ ఆపరేషన్ ఏపీ** : ఇప్పుడు వైసీపీ ఎంపీల రాజీనామాలతో ఏర్పడే ఖాళీలు బీజేపీ ఖాతాలో వెళ్లేలా ఢిల్లీ నేతలు పట్టు బిగిస్తున్నారు. అందులో భాగంగా చంద్రబాబుకు ఇప్పటికే స్పష్టత ఇచ్చిన బీజేపీ నాయకత్వం.. తాజాగా ఢిల్లీ కేంద్రంగా పవన్ తో మంత్రాంగం చేయనుంది. జాతీయ స్థాయి నామినేటెడ్ పదవుల్లో జనసేనకు కేటాయించే అంశం పైన చర్చ జరుగుతున్నట్లు సమాచారం. పవన్ కు బీజేపీ నేతలు ఇస్తున్న ప్రాధాన్యత ద్వారా ఏపీలో వారి లక్ష్యం ఏంటో స్పష్టం అవుతోంది. తాజాగా అమిత్ షా ఏపీ పర్యటన సమయంలోనూ తమ టార్గెట్ ఏంటే తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఏపీలో బీజేపీ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నవేళ పవన్ తో ఢిల్లీ కేంద్రంగా జరిగే మంత్రాంగం పై ఏపీ రాజకీయాల్లో ఆసక్తి కొనసాగుతోంది.

# చంద్రబాబు - పవన్ కీలక నిర్ణయం, రిపీట్ కాకూడదు..!



అమరావతి : ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమిలోని మూడు పార్టీల కేడర్ భారీ అంచనా లు కనిపిస్తున్నాయి. డిప్యూటీ సీఎం పైన టీడీపీ - జనసేన మధ్య సోషల్ మీడియా కేంద్రంగా వార్ జరిగింది. జరిగిన నష్టాన్ని గుర్తించిన రెండు పార్టీలు ఇక ఆ అంశం పైన స్పందించవద్దని ఆదేశా లు ఇచ్చాయి. ఇదే సమయంలో బీజేపీ ఏపీ ల బలోపేతం కావటం పైన కొత్త ప్రణాళికలు సిద్దం చేస్తోంది. దీంతో.. ఇక, మూడు పార్టీల కేడర్ కు నామినేటెడ్ పదవుల అంశం పైన చంద్రబాబు - పవన్ ఒక నిర్ణయానికి వచ్చారు. మూడు పార్టీలకు ఎంత శాతం పదవులు ఇవ్వాలో డిసైడ్ చేసారు.

**చంద్రబాబు - పవన్ కసరత్తు**

